


ఇప్పటికి మూడేళ్ళయి వుంటుంది శేషమ్మత్తయ్య మా ఇంటికి వచ్చి. అవును సరిగ్గా మూడేళ్ళ క్రిందటి దీపావళికి వచ్చింది. మళ్ళీ రేపు దీపావళికి రాబోతోంది. సూక్ష్మంగా చెప్పాలంటే ఆడ కింగ్‌కాంగూ, ఆడ హిట్లరూ రెండు లక్షణాలు కలిపికట్టుగా వున్న కలియుగ కాళికాదేవి అత్తయ్య. సరిగ్గా ఆ విడ పక్కనున్న బొమ్మలో లాగానే తట్టెడు తట్టెడు బుగ్గలు, అమ్మవారి కళ్ళు, అదే బాపతు పళ్ళూ, నాయికా అచ్చు మకరతోరణంలా వుంటుంది అత్తయ్య వచ్చినప్పుడు. మూడు గుర్లెత్తు ఐస్తాను చూస్తే అత్తయ్యను, అత్తయ్యను చూస్తే ఐస్తాను చూడాల్సిన పనుండదు. అత్తయ్య—అనంగానే అవసరం లేకుండానే అమాంతం బుర్రలో మెదిలే సంఘటనలూ, సందర్భాలూ, సంగతులూ చాలా వున్నాయి.

మామయ్య కొత్తగా కొనుక్కున్న లుంగీల జతలో ఒకటి తీసి తుమ్మగుడ్డ క్రింద వాడబోయి తీరా అది తుమ్మ ఏమాత్రం తిరగలేదని మొండికేసేసరికి అత్తయ్య మనస్సు విరిగి మామయ్య మీద దండోరా సాగించింది. "వెధవ తండు ఆశ్లల్లాంటివి కొనుక్కోవాలే కానీ మూరున్నవి కొంటే ఏంపోయె?" అవి. కాని జాత్తవానికి అదేం చిన్నపైజావి కాదు కూడా!

అందరి పనులూ; అత్తయ్య జబ్బు చేసిన జబ్బా ఒకే మోస్తరు బద్ధం కదు! అందుకే అత్తయ్య—అని అనంగానే గజ్జర మూర్తి రాక్షసి రచిస్తు క్షణి! ఒకసారి మామయ్య కోసం లంకా గుడ్డ క్షయాపోయినట్టు కొత్తగా కుట్టించిన పరువు గలేబు కాస్త ఒకా కింద మార్చేసింది!

ఒకసారి 'తం(డవాలం చేయించి ముద్దు తెల్లంటాసూరజ' అన్నేటప్పుడే— మామయ్య 'అలాగే! మధ్యలో కాకుండా వుంటే పెద్దగా చేయిస్తా' అన్నాడు. అత్తయ్య అప్పటికి మాత్రం వినపడా వనకి వెళ్ళిపోయింది. ఆ రాత్రి మామయ్య మటుకు ఇంట్లో ఉపవాసం!

అత్తయ్య వంటిలోనే కాదు, వంటలో కూడా అది తీసుకుని గిన్నెలా గామా, పెద్ద ఇనప గరిటెను ఉద్ధరణి లాగానూ, పులివార పళ్ళెన్ని టిఫిన్‌ప్లేట్లానూ వాడెయ్యగల చలాకీతనం ఆమెకు దేవుడు ప్రసాదించాడు. మా ఇళ్ళల్లో

"అయినా నాకు తెలీక అడుగుతాను బావుండకేం చేస్తాయి. నువ్వేమన్నా వంట వార్నా రావి మనిషివి కనకనా! బావుండ కేం చేస్తాయి? అదిసరే గాని నీ వొంట్లో ఎలా వుంది? డాక్టరు దగ్గరికి రేపొద్దున్నే వెడదామా? లేకపోతే ఇప్పుడే వెడదామా పనితో పని" అన్నాను. "ఇప్పుడు ఎందుకు లేరా రేపొద్దున్నే వెళ్ళొచ్చులే!..మరి నిన్నేదో అడుగుదా మనుకుంటున్నానురా మధ్యాహ్నం నుంచీ....ఆ గుర్తొచ్చింది. "నీకు తెల్సా మన సుబ్బయ్యగారి రాముడు వాళ్ళ రెండో వాడికేటయిన్నా ఈ పక్కింటి గోపాలంగారి రెండోదాన్ని. పెనకభాగింలోలేరూ, క్యాంపుతో పని ఆయనకు" ఇంకొంచెం విశద పరచింది.

"ఏమో నాకుతెలీదు అత్తయ్యా! అయినా మేం ఈ ఇంటికి వచ్చే రెండు నెల్లూ కాలేదు" అన్నాను.

"సరే. నేను వచ్చి మటుకు మూర్రేళ్ళు అయినా అయిందా. ఇన్నాళ్ళమంచీ వుంటు న్నావ్ ఆమాత్రం తెలీకపోతుందా అని అడి గాలే. సర్లేగాని మరి కాఫీని అంతికి ముక్కలు వ్రటావా?"—

"అక్కర్లేదు కాని ఆ టిఫెన్లు రెండూ ఇమ్మను" అన్నాను.

"అన్నట్టు చక్రకేళీలు మరచిపోకురా చిట్టీ నిన్న డజను తెచ్చావా! నేను తిన్నది అరే అవడానికి, కాని పిల్లలు వాట్ని బతక నిస్తేనా! తలోటి అటొచ్చేసారి ఇటొచ్చే సారి మొత్తానికి అన్ని ఖాళీ చేసేశారనుకో. బొత్తిగా ఆకతాయి వాడ్రా మీ రెండోవాడు. వెంట నా మొగుడు దగ్గరకెళ్ళిపోవాల్ట చూడు వీడు"—ఫిర్యాదు చేసింది అత్తయ్య.

"వాడి కొచ్చింది మామయ్య పోలికలే గాని నేవెళ్ళొస్తా" అంటూ మా ఆవిడ తెచ్చిన రెండు టిఫిన్లూ పట్టుకున్నాను. నా ఈమాటకు అత్తయ్యా, మా ఆవిడ ఆలోచనల్లో పడ్డారు. బహుశా మామయ్య అంటే ఎవరా అని అనుకున్నా. ఏమైతేనేం నేను మటుకు వాదోపన్నే పడ్డాను వాళ్ళ నలాగే వదిలి.

* * *

"ఏం అత్తయ్యా! వెళ్ళామా డాక్టరు దగ్గరకు" అన్నాను మర్నాడుదయం. "ఒరేయ్ చిట్టీ! నేనొక్కటి చెప్తాను విను. నిజం చెప్పాలంటే నాకాట్టే ఇష్టంలేదురా డాక్టరు దగ్గర కెళ్ళడం అంటే. ఏదో నీ మామయ్య పోరుపడలేక ఇలా వచ్చానే గాని"—

"మరి మామయ్య అక్కడ పెరుగున్న డాక్టరుకు చూపించమని అక్కడ మంది ప్పించినా నీరసం తగ్గలేదని వ్రాసాడు. అక్కర్లేదంటావా?' మధ్యలోనే అందు కున్నాను.

"ఆ నే ననుకోవడం వాతావరణం మార్పుంటే మారుతుందేమోరా శరీర తత్వం. చూడు ఇప్పుడు మళ్ళీ డాక్టరు దగ్గరకే వెళ్ళామనుకో ఇంజక్షన్లంటాడు మందంటాడు పథ్యం అంటాడు. నాకవన్నీ మంట. అసలా ఇంజక్షన్లంటే మా చెడ్డ భయం. వద్దులే ఇలానే నాల్రోజులుండి పోతాను. అదే సర్దుకుంటుంది." అత్తయ్య మనస్సు బయట పెట్టింది.

"సరే! బాగానే వుంది నీ ఇష్టం. మరైతే నువ్వు రావుగా. నేనలా మా ఫ్రెండు దగ్గర కెళ్ళొస్తా" అంటూ ఇల్లు విడిచాను.

* * *

"వెధవ ముండా. అల్లరి ముండా కేరా రెక్కడో! ఛీ పాడు పిల్లలు. కొమ్మంటే చచ్చిపోయే దాన్ని నయమే!..." అంటోంది అత్తయ్య...మరో వైపునించి మా ఆవిడ—

"అనవసరంగా పిల్లల్ని తిట్టకండి. పండగ పూట కూడా, వెధవ పిల్లలూ పాడు పిల్లలూ అంటూ" అని అంటోంది. ఇంట కొచ్చేసరికి ఈ సంభాషణ వినబడేసరికి ఆహా ఏదో పెద్ద యుద్ధమే ప్రారంభమవ బోతోందని అనుకుని దాన్ని ప్రారంభం లోనే పరిష్కరించాలని 'ఏమిటత్తయ్యా! ఏం జరిగింది?' అంటూ వెళ్ళాను.

"ఏం జరిగిందేమిట్రా! — అదృష్టం బావుందిగాని లేకపోతే నీ అత్తయ్య మరి నీకు దక్కకపోను కొమ్మంటే" అసలు సంగతి చెప్పలా అత్తయ్య.

"అసలు జరిగింది చెప్పత్తయ్యా" అన్నాను.

"ఆ మణిగాడ్నేడ్రా! వాడు బొగ్గుల కింద సీమ టపాకాయలే పెట్టాడో ఏం పాడో నాకేం తెలుసు. మొదటిసారి 'టాప్' అనంగానే పంపాయే చిట్లిందనుకున్నాను. కాని వరసగా టాప్‌టాప్ మని మొహం అంతా చిందేప్పటిక్కాని తెలీలా యిదంతా ఈ వెధవల అల్లరని....."

"ఏదోసరదాకి చేస్తుంటార్లే అత్తయ్యా!" సర్ది చెప్పబోయాను.

"అదేనండి నేనూ అంటూంటె కాని అదేమీ వినిపించుకోకుండా పండగపూట వెధవపిల్లలూ, పాడుపిల్లలూ అని ఇందాక ట్నుంచి ఒకటే తిట్టడం."

మళ్ళీ మధ్యలో మా ఆవిడ కల్పించు కునేసరికి నాకు వళ్ళు మండింది.

"నువ్వూరుకో ముందు...ఏరీ వాళ్ళేరీ?" అన్నాను.

"ఇంకెక్కడుంటార్రా! ఇక్కడ టాప్ అనడం తడవు తుర్రుమన్నారు."

"సరే నే కేకలేస్తాలే అయినా నీ కెం దుకు వచ్చిన శ్రమ చెప్పు అవన్ను అటు దూముకువేదిగా"

"అదికాదురా ఎంత సేపటికీ వంట వదూ! నేనూ ఆకలికి ఆగలేకపోతున్నాను. పోనీ కాస్త నెయ్యివేస్తే తొందరగా అవు తుంది కదా అని అటు వెళ్ళా. ఇంతలోకే ఇలా ముంచుకొస్తుందనుకోలా. అయినా మీ ఆవిడ కింకా పని కంజాయింపుగా చేసుకోడం తెలీదురా. నువ్వు నన్ను నిమ్మా



"ఈనేల నామె గిరకొనితప్పనన్నారు, కావాలిస్తే ఈ టేబుల్నడిగే సాక్ష్యం,

